# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.29.04.2025.

## గౌరవ ప్రధాన మంత్రి గారి పర్యటన సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్., గారు

ది.02.05.2025 తేదిన రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు వస్తున్న నేపధ్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొవడానికి ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు, వి.ఐ.పి. మరియు ప్రజలు నగరం మీదుగా ప్రయాణిస్తున్న నేపధ్యంలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనర్ రేట్ పరిదిలో శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరియు బంధోబస్త్ కు తీసుకొవల్సిన ఏర్పాట్ల గురించి ఈ రోజు నగర పోలీసు కమిషనర్ కార్యాలయం నందు ఇన్ ఛార్జ్ పోలీసు కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారి  అధ్యక్షతన నగరంలోని ఇతర పోలీసు అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.02.05.2025 తేదిన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పర్యటన నేపధ్యంలో కార్యక్రమమునకు విచ్చేయు ప్రముఖుల భద్రత మరియు కార్యక్రమానికి వెళ్ళే రూట్ మార్గాల గుండా ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలు మొదలగు వివరాలపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, కార్యక్రమం గురించి క్షుణ్ణంగా వివరిస్తూ ఎక్కడా ఎటువంటి

అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, కార్యక్రమమునకు విచ్చేయు ప్రముఖులు మరియు ప్రజలు ప్రయాణించు అన్ని రూట్లను గురించి క్షుణ్ణంగా వివరిస్తూ బందోబస్త్ ఏర్పాట్లను వివరించడం జరిగింది. అదేవిధంగా ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్. గారు, శ్రీ కృష్ణ మూర్తి నాయుడు గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఏ.డి.సి.పి.లు శ్రీ జి.రామకృష్ణ గారు, శ్రీ ఏం.రాజారావు గారు, శ్రీ కె.కోటేశ్వర రావు గారు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

★★★